# మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గణేష్ రావు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వంగూర్ మండల కేంద్రానికి చెందిన బండపల్లి మల్లమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయశీ తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేశ్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ,6000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్,సిపియం పార్టీ మాజీ ఉప సర్పంచ్ బండపల్లి శివరాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండపల్లి



జంగయ్య, వార్డ్ మెంబర్లు సుమన్ ,బండపల్లి శివకుమార్, లట్టుపల్లి మురళి, దామోదర్ , ఎల్లికంటి మురళి, అయినాల రమేష్, లట్టుపల్ సాయిలు, , శ్రీశైలం,గెల్వయ్య,పరమేష్ స్వామి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి

**టీయూడబ్ల్యూజే-ఐజేయూ వినతి**

అగ్ని ధార న్యూస్,( పెద్దపల్లి):

జిల్లాలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే–ఐజేయూ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ.. పెద్ద, మధ్య, చిన్న తరగతి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న మండల స్థాయి విలేకరులందరికీ సీఎ సర్టిఫికెట్‌తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సీఎల్ వంటి కీలక సంస్థలు ఉండటంతో పాటు మూడు మండలాలు విస్తరించి ఉన్న నేపథ్యంలో ప్రధాన పత్రికలకు సేవలందిస్తున్న ప్రతినిధులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అవసరమని వివరించారు. మొదటి విడతలో కమిటీ ఆమోదించినప్పటికీ కొందరు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులు అక్రెడిటేషన్‌కు దూరమయ్యారని, వారి వివరాలను మరోసారి పరిశీలించి కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇప్పటికే



ముద్రించి పెండింగ్‌లో ఉన్న అక్రెడిటేషన్ కార్డులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రింట్ మీడియాలో నియోజకవర్గ స్థాయి కార్డుల రద్దుతో రిపోర్టర్లు మండల స్థాయి కార్డులకే పరిమితమవుతున్నారని, వారికి ప్రయాణ సౌకర్యం కల్పించేలా స్టేట్ బస్ పాస్‌లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరగా, వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టికె శ్రీనివాస్, సామల హరికృష్ణ, మండల నాయకులు వీరమల్ల విద్యాసాగర్‌రావు, ఆకుల రమేష్, జిల్లా నాయకులు తగరం రాజు, ముత్యాల నర్సయ్య, కొమురవెల్లి భాస్కర్, గాదె బాలయ్య, మృత్యుంజయ, కొండ లింగమూర్తి, తిరుమల సురేష్, ముఖేష్, జైపాల్, మోదుంపల్లి సాగర్, దార మధు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ఐదుగురు యువకులు

**డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించిన ఎఎస్ఐ కురుమూర్తి**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి,మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కల్వకుర్తి పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. అనంతరం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా, మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు డి–అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ రోడ్డులో కొందరు యువకులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణానికి చెందిన మహమ్మద్ షఫీ, శివ, అజయ్‌తో పాటు ఎల్లికల్ గ్రామానికి చెందిన ఆనంద్, శివలను అదుపులోకి తీసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కోసం మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. అనంతరం



న్యాయమూర్తి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడేందుకు డి–అడిక్షన్ సెంటర్‌లో చేర్పించినట్లు పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి విక్రయాలు, వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వాలి

**ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలి**

**మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని ప్రతి నెల వేతనాలకు 50 కోట్లు ప్రభుత్వ బడ్జెట్ను కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన హామీని వెంటనే అమలు జరపాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. సోమవారం రోజున గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని 60 సంవత్సరాలు పైబడిన,అనారోగ్యం పాలైన సహజ ప్రమాదవశాత్తు మరణించిన ఇతర కారణాలవల్ల పనిచేయలేని కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని కోరారు. గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల అందరి పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి 20 లక్షల



నష్టపరిహారం కుటుంబ సభ్యులు ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. మరణించిన కార్మికుని దహన సంస్కరణలకు 30,000 ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గ్రామాలలో పనిచేస్తున్న ప్రతి గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు, సబ్బులు నూనెలు శానిటేషన్ ఇతర సామాగ్రిని ఇవ్వాలని ఈఎస్,ఐపిఎఫ్,బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బర్మ కొమురయ్య మండల కార్మికులు లింగారి యాదయ్య లోకుల నర్సింలు తుమ్మ అనిల్ తిరుపతి చంద్రయ్య మల్లయ్య నర్సింలు కిష్టవ్వ లింగవ్వ నాగమణి లక్ష్మి ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలశీ లోని అంతరం గ్రామానికి చెందిన బైరపాగ జంగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3,000 వేల రూపాయలు అందజేయడం జరిగింది అదేవిధంగా గ్రామ సర్పంచ్ బైరపాగా జంగమ్మ బాలస్వామి 3000 రూపాయలు మృతురాలి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బైరపాగా బాలస్వామి, బుడ్డ వెంకటయ్య, బోరిగా యాదయ్య, బైరపాగా రాములు. కేశి యుగంధర్, బోరిగ కుమార్, పిట్టల వెంకటయ్య, గొడుగు యాదయ్య, సౌడమోని రవి, సౌడమోని చంద్రయ్య, సౌడమోని ఆంజనేయులు, సౌడమోని వెంకటయ్య, గజ్జల రాములు, జంబుల వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత




**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలశీలోనీ ఖానాపూర్ గ్రామపంచాయతీ కి చెందిన పెరమల సుధాకర్ నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి సిమెంట్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,యాదయ్య, శ్రీకాంత్, మహేష్, జంగయ్య, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## గాలి బీభత్సంతో నిలిచిపోయిన విద్యుత్ సరఫరా..

**విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందన లేదు**

**త్రాగే నీరు లేక అల్లాడుతున్న పశువులు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



వెల్దండ మండల కేంద్రంలో గత వారం కురిసిన గాలి బీభత్సం కారణంగా మండల సమీపంలోని పలు గ్రామ పంచాయతీలలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వెంటనే స్పందించిన అధికారులు మరమ్మతులు చేపట్టి అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండా గ్రామ పంచాయతీలోని ఇసుకబోడు తండాలో గాలి వాన ప్రభావంతో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ నేలకూలినట్లు స్థానికులు తెలిపారు. దీంతో త్రాగునీటి సమస్యలు తీవ్రతరమవడంతో పాటు మూగజీవాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా దెబ్బతినడంతో పంటలు ఎండిపోతున్నాయని, భారీ నష్టాలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఫోన్ ద్వారా సమస్యను వివరించినట్లు తెలిపారు. ఆయన వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. అయితే హామీలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో పనులు ఆలస్యమవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నాం



**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):

ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అనేక కుటుంబాలు సొంత గృహాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

